# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మన రాష్ట్రం మన పత్రిక

మంగళవారం TUESDAY 4.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 341 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 10-02 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 10-35 వరకు. వర్జ్యం: ఉదయం 9-05 నుంచి ఉదయం 10-35 వరకు. రాహుకాలం: పగలు 3-30 నుంచి సాయంత్రం 5-08 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 11-09 నుంచి ఉదయం 11-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-04 నుంచి రాత్రి 7-34 వరకు.

## మార్కెట్ కిర్రాక్ షో

ఆద్యంతం ఎగ్జిట్ పోల్స్ జోష్

ఆల్‌టైమ్ హైకి సూచీలు

› 8



నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# ప్రజాతీర్పు ఎవరి వైపు?

## నేడే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్.. ఏపీ, ఒడిశా అసెంబ్లీ ఫలితాలు కూడా..

దాదాపు రెండు నెలలపాటు సాగిన లోక్‌సభ ఎన్నికల సంగ్రామంలో విజేతలు ఎవరో, పరాజితులు ఎవరో తేలే సమయం ఆసన్నమైంది.

లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం నిర్వహించనున్నారు. వీటితో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక ఫలితమూ నేడు వెల్లడికానుంది.

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుండగా.. మధ్యాహ్నానికి ఫలితాల ట్రెండ్స్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది.

'ఎగ్జిట్ పోల్స్' దాదాపు ఎన్డీయే కూటమి వైపు మొగ్గు చూపగా.. 'ఎగ్జాక్ట్ పోల్స్'లో ఎలాంటి ఫలితం రానున్నదనే దానిపై రాజకీయ పార్టీలతో పాటు ప్రజల్లో ఉత్కంఠ నెలకొన్నది.



- కంటోన్మెంట్ ఉపఎన్నిక ఫలితాల వెల్లడికీ ఏర్పాట్లు
- సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ
- పోస్టల్ బ్యాలట్‌తో 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- మధ్యాహ్నంకల్లా ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం
- రాష్ట్రంలో 34 కేంద్రాలు.. విధుల్లో 10 వేలమంది

న్యూఢిల్లీ, జూన్ 3: రెండు నెలలపాటు సుదీర్ఘంగా జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో తుది ఫలితం మంగళవారం వెలువడనున్నది. లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు దేశవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా.. తొలుత పోస్టల్ బ్యాలట్ ఓట్లను గణించనున్నారు. ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్టుగా కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారం చేపట్టబోయేది తామేనని కమలనాథులు › 12వ పేజీలో



## 64 కోట్ల ఓట్లు!

### ఓటింగ్‌లో భారత్ ప్రపంచ రికార్డు

- లోక్‌సభ పోలింగ్‌లో పాల్గొన్న 64.2 కోట్ల మంది భారతీయులు
- 68 వేల పర్యవేక్షక బృందాలు, కోటిన్నర మంది పోలింగ్ సిబ్బంది
- ఓట్ల లెక్కింపునకు ముందే ఆరోపణలకు ఆధారాలు చూపాలి
- మీడియాతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్



› 12



ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు ఊరటనిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాను తాకాయి. సోమవారం మహబూబ్‌నగర్‌లో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చేస్తూ కమ్ముకున్న మబ్బులు

# వినిపించిన రుతురాగం

## తెలంగాణను తాకిన నైరుతి.. పాలమూరు జిల్లాలో వర్షాలు

- నాగర్‌కర్నూల్, గద్వాల, నల్లగొండ మీదుగా రాష్ట్రంలోకి రుతుపవనాలు
- జోగులాంబ జిల్లా రాజోలిలో 17 సెం.మీ వర్షం నమోదు
- రాబోయే మూడ్రోజులు దక్షిణాది జిల్లాల్లో వానలు

హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): నైరుతి రుతుపవనాలు సోమవారం తెలంగాణను తాకాయి. నాగర్ కర్నూల్, గద్వాల, నల్లగొండ మీదుగా ఈ రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో రాష్ట్రంలోకి వచ్చే నైరుతి రుతుపవనాలు ఈసారి ముందుగానే వచ్చాయి. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ అంచనావేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలో మంగళవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. నేటి నుంచి మూడు రోజుల పాటు దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాష్ట్రంలో ఆదివారం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్‌లలో › 11వ పేజీలో



తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హనుమకొండలో 1969 ఉద్యమకారులను బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సత్కరించారు. చిత్రంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, సీనియర్ నాయకులు

# రేవంత్‌తో 'తెలంగాణ' గాయబ్

## ప్రభుత్వ ప్రకటనల్లో 'జై తెలంగాణ' లేదేం?


- ఉద్యమకారులపై నాడు తుపాకీ ఎత్తిండు
- హైదరాబాద్ కోసం ఆంధ్రా నేతల కుట్రలు
- తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష :హరీశ్
- తెలంగాణ ఉద్యమకారుడు అనే కీర్తి రేవంత్‌కు మన్ను బుక్కినా రాదు: దేశపతి
- తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

సిద్దిపేట, జూన్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పత్రికా ప్రకటనల్లో ఎక్కడా జై తెలంగాణ అని లేదు. నాడు సమైక్యపాలనలో తెలంగాణ అనే మాటనే నిషేధిస్తే ఇప్పుడు రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ పదం మాయమైంది' › 2వ పేజీలో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా అన్ని జిల్లాల్లో బీఆర్‌ఎస్ సోమవారం జెండావిష్కరణ కార్యక్రమాలను చేపట్టింది. జాతీయ పతాకాలను, పార్టీ జెండాలను ఎగురవేయడంతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించింది.



నిజామాబాద్ జెండావిష్కరణలో బీఆర్‌ఎస్ నాయకులు



## వారానికోసారి ఫోన్ రీస్టార్ట్

- సైబర్ దాడులు, మాల్‌వేర్ నుంచి రక్షణకు తప్పనిసరి
- అమెరికా జాతీయ భద్రతా సంస్థ సూచన › 12



## మరో హైదరాబాదీ మిస్సింగ్

- అమెరికాలో వారం రోజులుగా కనిపించని నితీశా కందుల › 12
- కాలిఫోర్నియాలో విద్యాభ్యాసం

## పాలిసెట్‌లో బాలికలదే హవా

- టాపర్లుగా ఎంబైపీసీలో శ్రీనిఖ, ఎంపీసీలో హరీశ్ › 11
- మొత్తంగా 84% ఉత్తీర్ణత


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| | | |
|---|---|---|
| 12 గుడ్ల రిటైల్ ధర ₹67 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 147 | డ్రస్డ్ స్కిన్‌తో కిలో 245 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో 169 | స్కిన్‌లెస్ కిలో 279 |

Conditions Apply.


• కరెంటు కోతలపై కన్నెర్ర



రాష్ట్రంలో ఎక్కడా కరెంటు కోతల్లేవంటూ ప్రభుత్వ పెద్దలు ఒకవైపు చెప్తుంటే.. మరోవైపు కరెంటు కష్టాలపై రోజుకోచోట ప్రజలు ఆందోళనకు దిగుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఎన్కేపల్లి గ్రామస్థులు కరెంటు కోతలపై ఆందోళనకు దిగారు. సోమవారం ఈర్లపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను వారు ముట్టడించారు. కరెంటు లేక నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తున్నదని, ఎన్నిసార్లు విన్నవించినా విద్యుత్తు అధికారులు స్పందించడం లేదని ఎన్కేపల్లి వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు.

• తాగునీటి కోసం తండ్లాట



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం పల్సి గ్రామంలో సోమవారంనాటి దృశ్యమిది. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామస్థుల యాతన అంతాఇంతా కాదు. రెండు కిలోమీటర్ల దూరంలోని బావి వద్దకు ఊరంతా బిందెలతో పరుగుతీస్తున్నది. పదేండ్లలో తమకు ఇట్లాంటి నీటి కష్టాలు ఎన్నడూ ఎదురుకాలేదని పల్సివాసులు చెప్తున్నారు. కాగా త్వరలోనే మిషన్ భగీరథ నీటిని తిరిగి అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈ మహేశ్ తెలిపారు.

## వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

- పది రోజులుగా అందులోనే డెడ్‌బాడీ
- నాలుగు వార్డులకు అదే నీరు సరఫరా
- నాటినుంచి ఆ నీళ్లే తాగుతున్న జనం
- నల్లగొండ జిల్లా కేంద్రంలో కలకలం › 3
- నందికొండ కోతుల మృతి మరువకముందే ఈ ఘటన.. ప్రజల్లో భయాందోళనలు
- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

### ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన!

- పదిరోజులుగా శవమున్నా పట్టించుకోరా?
- ట్యాంకుల నిర్వహణ చేతకాని ప్రభుత్వమిది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ › 3

# ఏఐ విపత్తు కొలువులు చిత్తు

## 2030నాటికి లక్షల ఉద్యోగాలు మాయం

- ప్రపంచ జాబ్‌మార్కెట్ అతలాకుతలం
- కొత్త రంగాలకు మారనున్న కొలువులు
- ఏఐతో హెల్త్‌కేర్, స్టెమ్ రంగాల్లో వృద్ధి
- మెకన్సీ సంస్థ తాజా నివేదిక వెల్లడి

30% టాస్కులు కృత్రిమ మేధతోనే

న్యూఢిల్లీ, జూన్ 3: కృత్రిమ మేధ.. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలకు వేగంగా విస్తరిస్తున్న అత్యాధునిక సాంకేతికత. ఇది భవిష్యత్తులో లక్షలాది ఉద్యోగులకు ఎసరు పెడుతుందని, రానున్న దశాబ్ద కాలంలో జాబ్ మార్కెట్‌లో కీలక మార్పులకు కారణం కానున్నదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఏఐ కొన్ని రంగాలకు అభివృద్ధి పరంగా దోహదం చేయనుండగా.. మరికొన్ని రంగాల ఉద్యోగాలపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తున్నది. ఏఐతో 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా › 12వ పేజీలో





లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సూర్యాపేట సబ్‌రిజిస్ట్రార్ సురేందర్‌నాయక్. చిత్రంలో డాక్యుమెంట్ రైటర్, మధ్యవర్తి

# ఏసీబీ వలలో ఇండస్ట్రియల్ ఏడీ

- వాహన తనిఖీ నివేదికకు రూ.45 వేలు లంచం
- సూర్యాపేటలో సబ్‌రిజిస్ట్రార్, మరో ఇద్దరి అరెస్టు
- ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు రూ.లక్ష డిమాండ్ › 7
- లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

# ఈ నెల 7 నుంచి టీచర్ల బదిలీలు

## పదోన్నతుల ప్రక్రియ కూడా ప్రారంభం.. 2 రోజుల్లో షెడ్యూల్

### గతంలో నిలిచిన ప్రక్రియ కొనసాగింపు: బుర్రా వెంకటేశం

హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నిలిచిపోయిన టీచర్ల బదిలీలు, పదోన్నతులను ఈ నెల 7 నుంచి ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 7 నుంచి 20 వరకు నిరుడు అక్టోబర్‌లో నిలిచిపోయిన ప్రక్రియను చేపడతామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఒక ట్రెండు రోజుల్లో విడుదల చేస్తామని చెప్పారు. బదిలీలు, పదోన్నతులను ఆన్‌లైన్‌లో చేపట్టాలని కొన్ని సంఘాలు, ఆఫ్‌లైన్‌లో అని మరికొన్ని ఉపాధ్యాయ సంఘాలు కోరడంతో ఏకాభిప్రాయంతో రావాలని ఆయా సంఘాలకు సూచించినట్టు తెలిపారు. తాజాగా 5,563 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభిస్తాయి.

## 6 నుంచే బడిబాట

- 12 నుంచి పాఠశాలల పునః ప్రారంభం › 11
- ఈ ఏడాది విద్యావలంటీర్ల నియామకం లేనట్టే



# నటి హేమ అరెస్ట్

- రేవ్ పార్టీ కేసులో అదుపులోకి తీసుకున్న బెంగళూరు పోలీసులు
- బురఖాలో వైద్య పరీక్షలకు హాజరు
- డ్రగ్ టెస్టులో పాజిటివ్‌గా నిర్ధారణ
- 14 వరకు జ్యుడీషియల్ కస్టడీలోనే

బెంగళూరు, జూన్ 3: బెంగళూరు రేవ్ పార్టీ కేసులో తెలుగు నటి హేమ అరెస్ట్ అయ్యారు. బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సోమవారం విచారణ అనంతరం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. విచారణకు వచ్చేటప్పుడు హేమ బురఖా ధరించి తన గుర్తింపును దాచి పెట్టడానికి ప్రయత్నించారు. విచారణలో ఆమె సమాధానాలు › 11వ పేజీలో